'డిజిటల్ సిస్టమ్ డిజైన్'పై జాతీయ సదస్సు



జేఎన్‌టీయూలో వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న సీఎంఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమణ, వేదికపై వర్సిటీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్త ఆధ్వర్యంలో 'డిజిటల్ సిస్టమ్ డిజైన్ యూజింగ్ కెడెన్స్ టూల్స్' అంశంపై సోమవారం జేఎన్‌టీయూలో జాతీయ సదస్సు నిర్వహించారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ప్రొఫెసర్ డా.టి. సత్యసావిత్రి, డాక్టర్ ఎం.నాగరాజు నాయక్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ.. తాజా సాంకేతికతలపై ప్రాక్టికల్ నైపుణ్యం ఎంతో అవసరమన్నారు. ప్రొఫెసర్ సత్యసావిత్రి మాట్లాడుతూ, ఈ సదస్సు ప్రస్తుత సాంకేతిక అవసరాలకు తగిన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. ఈసీఈ విభాగాధిపతి రజని మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతల పట్ల అవగాహన పెంపొందించడం, ఆచరణాత్మక నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు ఈ సదస్సు ఉపకరిస్తుందన్నారు.

ముగిసిన సీఎం వాలీబాల్ టోర్నమెంట్



విజేత టీంకు ట్రోఫీ అందజేస్తున్న బండి రమేష్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లో నిర్వహిస్తున్న టీజీ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. ఆదివారం రాత్రి జరిగిన హోరాహోరీ పోటీలో రెడ్ ఆర్మీ టీంపై వైజాగ్ టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, క్యాష్ ప్రైజ్‌లను అందజేశారు. క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. క్రీడను ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు రోజంతా ఉల్లాసంగా ఉంటారన్నారు. నిర్వాహకులు శేరి సతీష్‌రెడ్డిని అభినందించారు.

జీహెచ్‌ఎంసీలో ప్రజావాణికి ఫిర్యాదులు



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో దరఖాస్తులు తీసుకుంటున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : జీహెచ్‌ఎంసీలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెలువెత్తాయి. జోనల్ కార్యాలయంలో 13, కూకట్‌పల్లి సర్కిల్‌లో 17, మూసాపేట్ సర్కిల్‌లో 9 చొప్పున వచ్చాయి. అత్యధికంగా టౌన్‌ప్లానింగ్‌కు సంబంధించినవే. వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జంట సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు బండి గంగాధర్, భారతి వంశీకృష్ణ తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్నవాటికి కాస్త సమయం పడుతున్నా కొత్తగా వచ్చే చిన్న చిన్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపుతున్నామన్నారు.

శివయ్య దీక్షలు ప్రారంభం



అర్చకుల నుంచి ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-2లో ఇన చక్రదిస్తాన కామాక్షీ సమేత ఏకాంబేశ్వర స్వామి (శివాలయం)లో శివయ్య స్వాముల దీక్షలు తీసుకున్నారు. ఎమ్మెల్యే కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి నెలరోజుల పాటు నిర్వహించనున్న అన్న సమారాధన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో దీక్షలో ఉండి శివయ్యను దర్శించుకోవాలని, వారికి కావాల్సిన ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, పులి మురళి, వట్టి ఉపేందర్ రెడ్డి, పాతూరి గోపీ, నాగిరెడ్డి, గోపి స్వామి, ప్రవీణ్ పంతులు, వేణు పంతులు, రామకృష్ణ పంతులు తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణకు 'పద్మశ్రీ' పై హర్షం



నార్లపురం శ్రీనివాస్

అల్లాపూర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డు లభించడంపై పలువురు అభినందనలు తెలిపారు. అల్లాపూర్ డివిజన్ బీజేపీ నేత నార్లపురం శ్రీనివాస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు తగిన సత్కారమని, అది హర్షణీయమని, ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.



మహిళలకు తోపుడుబండ్లు అందజేస్తున్న హర్ష దీపికా చారిటీస్ సేవాసంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణగౌడ్

పేద మహిళలకు తోపుడుబండ్లు

హైదర్‌నగర్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీకి చెందిన కూరగాయలు అమ్ముకుంటు జీవనం సాగిస్తున్న ఇద్దరు నిరుపేద మహిళలకు హర్ష దీపికా చారిటీస్ సేవాసంస్థ తోపుడుబండ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు రామకృష్ణగౌడ్ హాజరై మహిళలు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ ప్రతినిధులను రామకృష్ణగౌడ్ అభినందించారు. కార్యక్రమంలో చారిటీస్ అధ్యక్షురాలు డాక్టర్ నిరీక్షణ, సభ్యులు పాల్గొన్నారు.

గంజాయి స్మగ్లర్‌గా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

- వారం వారం నగరానికి వచ్చి విక్రయాలు
- ఆటకట్టించిన ఎక్సైజ్ పోలీసులు
- రూ. 1.91 లక్షల విలువైన సరుకు స్వాధీనం



పోలీసుల అదుపులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శివరామ్

హైదరాబాద్ సిటీ, జనవరి 27(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నుంచి వారం వారం నగరానికి వచ్చి.. కస్టమర్స్‌కు గంజాయి, ఓజీ కుష్ (మేలు రకం గంజాయి)ని కస్టమర్స్‌కు సరఫరా చేసి వెళ్తున్న సాఫ్ట్‌వేర్ గంజాయి స్మగ్లర్‌ను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద రూ. 1.91 లక్షల ఒక కేజీ పొడి గంజాయి, 175 గ్రాముల ఓజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరికి చెందిన శివరామ్ బెంగళూరులోని డెలాయిట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. గంజాయికి అలవాటుపడిన శివరామ్, బెంగళూరులో అజయ్ అనే గంజాయి స్మగ్లర్ వద్ద పొడి గంజాయి, ఓజీ గంజాయి కొనుగోలు చేసి బస్సులో బయల్దేరి నగరానికి వస్తాడు. ఇక్కడున్న కస్టమర్స్‌కు గుట్టుగా సరుకును అందజేసి, డబ్బులు వసూలు చేసుకొని తిరిగి బెంగళూరు వెళ్తాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్‌కు ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. దాంతో శివరామ్ బెంగళూరు నుంచి వచ్చి రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో సరుకును విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా.. బెంగళూరులో ఓజీ గంజాయిని ఒక గ్రాముకు రూ. 1500కు కొనుగోలు చేసి, నగరంలో 3 వేల రూపాయలకు విక్రయిస్తున్నట్లు తేలింది. అనంతరం పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.

శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించండి



శ్మశాన వాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే కృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికుడు

ఓల్డుబోయిన్‌పల్లి, జనవరి 27(ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కొందరు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, సర్కిల్ ఈఈ గోవర్ధన్‌గౌడ్‌తో కలిసి హస్మత్‌పేటతో పాటు డివిజన్‌లో ఉన్న పలు బస్తీలలోని శ్మశాన వాటికలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శ్మశానవాటికల్లో బోరు, వాటర్ ట్యాంకు ప్రహరీ, విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతుల కోసం టెండర్లు పూర్తయ్యాయన్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయక పోవడంతో శ్మశానవాటికల్లో ప్రజలు రామగోస పడుతున్నారని విమర్శించారు. కొన్ని శ్మశాన వాటికలను ప్రహరీ లేపోవడంతో అక్కడున్న స్థలాలు అన్యాక్రాంతమౌతున్నట్లు స్థానికులు గగ్గోలు పెడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కర్రెజంగయ్య, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, మైనారిటీ నాయకుడు సయ్యద్ ఎజాజ్, బాలరాజు, మట్టి శ్రీను, పిట్ల కదిరి, రాజూగౌడ్, అశోక్, గుడిరాజు, సత్తెన్న, శివ అరుణ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో నుంచి బస్ భవన్‌ను తరలి వెళుతున్న ఆర్టీసీ ఉద్యోగులు, జేఏసీ నాయకులు

బస్‌భవన్‌కు తరలి వెళ్లిన ఆర్టీసీ ఉద్యోగులు

ఫతేనగర్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెబాట పట్టాల్సి వస్తుందని ఆర్టీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుతో కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోకు చెందిన ఉద్యోగులు చలో బస్‌భవన్‌కు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. బస్ భవన్ ముందు నినాదాలు చేస్తూ కొంత సేపు తమ నిరసనను ప్రదర్శించారు. అనంతరం బస్‌భవన్‌లోని ఉన్నతాధికారికి సమ్మెనోటీసును, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఉద్యోగ సంఘాల నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

హెచ్ఏఎల్‌లో టీబీ వ్యాధి
నిర్ధారణపై వైద్య శిబిరం



శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తున్న జాయింట్ డైరెక్టర్ డా.రాజేశం

బాలానగర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధి నివారణ, రోగుల నిర్ధారణపై బాలానగర్ హెచ్ఏఎల్ (హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్) హెల్త్ సెంటర్(హెచ్ఏఎల్ ఆసుపత్రి) లో సోమవారం టీబీ యాక్టివ్ కేస్ ఫైండింగ్ శిబిరాన్ని ప్రారంభించారు. హెచ్ఎల్ ఉద్యోగులు, సెక్యూరిటీ గార్డులు, కార్మికులకు టీబీ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ డా.రాజేశం మాట్లాడుతూ, టీబీ నివారణ కోసం హెచ్ఏఎల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరం బుధవారంతో ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డా. శ్రీదేవి, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్లు డా. మహేశ్, డా. స్నేహ శుక్ల, బాలానగర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వినోద్, వైద్య సిబ్బంది పాల్గొని హెచ్ఏఎల్ సంస్థకు చెందిన సెక్యూరిటీ సిబంది, హెచ్ఎల్ కార్మికులకు టీబీ పరీక్షలు నిర్వహించారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించేది బీజేపీ మాత్రమే



రాజ్యాంగ రక్షణ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు

హైదర్‌నగర్,జనవరి27(ఆంధ్రజ్యోతి): భారత సంవిధాన దివాస్ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఆల్విన్‌కాలనీ మహంకాళినగర్‌లో అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రాజ్యాంగ రక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించేది కేవలం బీజేపీ ప్రభుత్వం మాత్రమేనన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సురేంద్రశర్మ, రామకృష్ణ, హరిప్రసాద్, సందీప్, సాయి, రవీంద్రరావు, నరేందర్‌రెడ్డి, కేశవరావు, నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో రాజీపడే ప్రసక్తే లేదు

కూకట్‌పల్లి సర్కిల్ ఎస్‌డబ్ల్యూఎం డీఈఈ వేజెండ్ల శ్రీనివాసరావు



ఇంటర్వ్యూ...

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి. బహిరంగ ప్రదేశాల్లో చెత్తపడేయకుండా జీహెచ్‌ఎంసీ సిబ్బందితో పాటు కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు కూడా చొరవ తీసుకోవాలి. పారిశుధ్య నిర్వహణలో మాత్రం రాజీపడే ప్రసక్తే లేదని జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ ఎస్‌డబ్ల్యూఎం(శానిటేషన్ వేస్ట్ మేనేజ్‌మెంట్) డీఈఈ వేజెండ్ల శ్రీనివాసరావు సోమవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

విధుల్లోకి ఏ సమయానికి వస్తారు?

ఏ వార్డులో ఎస్ఎఫ్ఏ వద్ద అటెండెన్స్ ఉందో చూసుకుని అక్కడ ఉదయం 5.30 గంటలకు లాగిన్ అవుతా. అక్కడి నుంచి పరిసర ప్రాంతాల్లో చెత్త సేకరణ, స్వీపింగ్ వాటి గురించి ఆరా తీస్తాం. ఆ వార్డు పరిధిలో ఎస్ఎఫ్ఏలు, పారిశుధ్య కార్మికులకు ఏమైనా సమస్య ఉంటే వారితో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. మధ్యాహ్నం 2 గంటల తర్వాత సర్కిల్ ఆఫీసులో అందుబాటులో ఉంటామన్నారు.

డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోకపోతే ఎస్ఎఫ్ఏలకు జరిమానాలు వేస్తామని బెదిరిస్తున్నారట?

ప్రతి దుకాణం ముందు రెండు 35 లీటర్ల సామర్థ్యం ఉన్న డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించాం. పడేయకుండా ఆయా డస్ట్‌బిన్స్‌లో వేసేలా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదే. అయితే ఎస్ఎఫ్ఏ పరిధిలో ఉన్న అన్నీ దుకాణదారులకు అవగాహన కల్పించి డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకునేలా చూడాలని మీటింగ్‌లో చెప్పామన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సదరు ఎస్ఎఫ్ఏకు జరిమానా విధిస్తామని హెచ్చరించాం.

పారిశుధ్య నిర్వహణలో కూకట్‌పల్లి సర్కిల్ మెరుగు పడిందని చెప్పుకుంటున్నారు నిజమేనా?

జీహెచ్‌ఎంసీ పరిధిలో 30 సర్కిళ్లకు గాను సర్కిల్ వారీగా ప్రతినెలా ర్యాంకింగ్ ఇస్తుంది. గతనెలలో కూకట్‌పల్లికి 5వ ర్యాంకు వచ్చింది. డీసీ గంగాధర్ కూడా ఫీల్డ్ మీదకు వచ్చి పనులను పరిశీలిస్తూ సూచనలు, సలహాలు ఇస్తూ ఉన్నారు. మేము ఫీల్డ్‌లో పనిచేస్తూ జవాన్లు, ఎస్ఆర్‌పీలు క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారా లేదా అనేది మానిటరింగ్ చేస్తుంటామని తెలిపారు.

ప్రజలు మిమ్మల్ని కలవాలంటే ?

ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిందే. ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు ఎప్పుడైనా కాల్ చేయవచ్చు. అత్యవసరం అయితే 24/7. అందరూ సర్కిల్ కార్యాలయానికి రావాల్సిన పనిలేదు. ఎస్ఎఫ్ఏలు, ఎస్ఆర్‌పీలు, జవాన్‌లు పరిష్కరించకుంటే వెంటనే నా నంబర్ 9441260250లో సంప్రదించచ్చు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.28, బెండకాయ రూ.40, పచ్చి మిర్చి రూ.45, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.13, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.21, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.45, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.23, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.25, కీర రూ.28, దోసకాయ రూ.23, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.65, ఉల్లిపొరక రూ.40, ఉల్లిగడ్డ రూ.39, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.35, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.280, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.50, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఎమ్మెల్యే కృష్ణారావుకు మెమెంటో అందజేత



కేపీహెచ్‌బీలో 2018 నుంచి దశల వారీగా నేతాజీ పార్కు అభివృద్ధికి హౌసింగ్‌బోర్డు, జీహెచ్‌ఎంసీ నిధులతో పూర్తిచేయించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినందుకు సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు కె.రాజిరెడ్డి, కె.నరసింహారెడ్డి, టి.సాంబయ్య, శ్రీకాంత్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఎంవీబీ చారి, వి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. - కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

కేపీహెచ్‌బీ కమ్మసంఘం అధ్యక్షుడిగా అజయ్‌కుమార్



ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో అధ్యక్షుడు అజయ్ కుమార్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : కేపీహెచ్‌బీ కేఎస్ఎస్ (కాకతీయ సేవా సమితి) అధ్యక్షులుగా ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2కు చెందిన గణేశుని అజయ్ కుమార్ ఎన్నికయ్యారు. కార్యదర్శిగా ఆలూరి శంకర్, కోశాధికారిగా చంద్ర వెంకటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాకతీయ సేవా సమితి సలహాసంఘం సభ్యులు గొర్నేని రవికుమార్ అధ్యక్షతన ఆదివారం జీవిత కాల సభ్యుల సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గం మూడేళ్ల పాటు కొనసాగుతుందన్నారు. కమ్మవారు అంతా ఐక్యంగా ఉంటూ ఒకరికి ఒకరు చేదోడు వాదోడుగా ఉంటూ ముందుకు సాగాలని తీర్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, సలహా సంఘం అధ్యక్షులు యర్రా నాగేశ్వరరావు అన్నారు.

జర్నలిస్టుల విలువలు కాపాడండి



తహసీల్దార్ స్వామికి వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం కూకట్‌పల్లి మండలం తహసీల్దార్ స్వామిని కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల పేర్లు చెప్పి, డబ్బులు వసూళ్లు చేస్తున్న వారిపై దృష్టి సారించాలన్నారు. సామాన్యులు బోర్లు వేసేందుకు భయపడుతున్నారని, జర్నలిస్టుల పేరుతో జరుగుతున్న వసూళ్లను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎంఏ కరీం అన్నారు.

ఆన్‌లైన్ లోన్ పేరుతో సైబర్ మోసం

ఉపాధ్యాయురాలి నుంచి రూ.5.50 లక్షల వసూలు

హైదరాబాద్ సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో లోన్ కోసం ప్రయత్నిస్తున్న ఉపాధ్యాయురాలిని మభ్యపెట్టిన సైబర్ నేరగాడు ఆమె నుంచి రూ.5.50 లక్షలు వసూలు చేశాడు. నగరానికి చెందిన ఉపాధ్యాయురాలు (57) ఆర్థిక అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవాలని భావించింది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో రుణం ఇచ్చే సంస్థల కోసం వెతకగా ఓ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధి మహేష్ పేరుతో సైబర్ నేరగాడు ఆమెను సంప్రదించాడు. ఆమె వివరాలు తీసుకుని లోన్ ప్రాసెసింగ్ ఫీజు పేరుతో పలు దఫాలుగా రూ.5.50 లక్షలు తాను సూచించిన ఖాతాల్లో జమ చేయించుకున్నాడు. ఎన్నిసార్లు డబ్బు ఇచ్చినా తిరిగి డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో లోన్‌లు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే నమ్మి మోసపోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ శ్రీనుబాబు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన
పెంచుకోవాలి

హైదర్‌నగర్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషీగూడలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ శ్రీనుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
హరిబాబు : 99854 11086

ఆగిన పనులకు మళ్లీ మోక్షం!

- మంజూరైన నిధులు
- తీరనున్న 50 కాలనీల ప్రజల ఆశలు
- పునర్ ప్రారంభం కానున్న చందానగర్.. అమీన్‌పూర్ రోడ్డు విస్తరణ

చందానగర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్ పరిధి శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ రోడ్డు విస్తరణ పనులు త్వరలో పునర్ ప్రారంభం కానున్నాయి. ఇటీవల రోడ్డు నిర్మాణం కోసం సుమారు జీహెచ్ఎంసీ రూ.45 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో మిగిలిన పనులను పూర్తిచేయనున్నారు. ఈ నిర్మాణం పూర్తయితే సుమారు 50 కాలనీ వాసుల రాకపోకల సమస్య తీర నుంది. గత 5 సంవత్సరాల క్రితం రూ.100 కోట్లతో పనులు కొనసాగి తర్వాత నిలిచిపోవడంతో పలు కాలనీల ప్రజల ఆశలు అడియాశలయ్యాయి. మళ్లీ నిధులు మంజూరు కావడంతో వారు హర్షం వ్యక్తంచేస్తున్నారు. చందానగర్ జాతీయ రహదారి నుంచి అమీన్‌పూర్ వరకు 2.2 కి.మీ పొడవున్న ఈ రోడ్డు నిర్మాణ పనులు పునర్ ప్రారంభం కానున్నాయి.


చందానగర్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ రోడ్డు

పెరుగుతున్న కాలనీలు, అపార్ట్‌మెంట్లు

నగర విస్తరణలో భాగంగా చందానగర్ నుంచి అమీన్‌పూర్ వరకు కాలనీలు, అపార్ట్‌మెంట్లు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఆవాసాల సంఖ్య ఎక్కువ కావడంతో రోడ్లు కూడా కావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు ఉండడంతో పెద్దపెద్ద అపార్ట్‌మెంట్లు వెలిసి తున్నాయి. ఐటీ, ఇతర రంగాల్లో విధులు నిర్వహించేవారికి రోడ్డు సౌకర్యం లేక పోవడంతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గమనించిన అధికారులు, ప్రజా పతినిధులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు.

ప్రస్తుతం చేయాల్సిన పనులు ఇవే

గతంలో పనులు ప్రారంభమై నిధుల లేమితో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇటీవల జీహెచ్ఎంసీ నిధులు రూ.45 కోట్లు మంజూరు కావడంతో త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రోడ్డుకు ఇరువైపుల బాక్స్ డ్రైన్, రోడ్డు మధ్యలో సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్, రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు, ఫుట్‌పాత్ నిర్మాణం, గార్డెనింగ్, గ్రీన్‌స్పేస్‌తో పాటు చిన్నచిన్న నిర్మాణ పనులు చేయాల్సి ఉంది. ముఖ్యంగా చందానగర్ జాతీయరహదారి నుంచి శ్రీదేవి థియేటర్ వరకు రోడ్డుకు ఇరువైపుల వాహనాల దుకాణాలు ఉన్నాయి. అక్కడ మరింత మరింత విస్తరణ చేయవలసి ఉంది.

త్వరలో పనులు పూర్తిచేస్తాం



రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంతో అనేకసార్లు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో అనేకసార్లు ప్రస్తావించారు. ఎమ్మెల్యేతో కలిసి అనేకసార్లు గ్రేటర్ కమిషనర్, మంత్రులను కలిసి నిధులను మంజూరు చేయించుకున్నాం. చందానగర్ నుంచి అమీన్‌పూర్ వరకు వెళ్లే రహదారి విస్తరణ పూర్తయితే 50 కాలనీవాసులు రాకపోకల సమస్య తీరనుంది. దీంతో ప్రజల రవాణా సులభతరం అవుతుంది. ఎమ్మెల్యే సహకారంతో పనులు పూర్తి చేస్తాం.

- మంజుల రఘునాథ్‌రెడ్డి, కార్పొరేటర్


జేఎన్‌టీయూలో వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న సీఎంఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమణ, వేదికపై వర్సిటీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి

'డిజిటల్ సిస్టమ్ డిజైన్'పై జాతీయ సదస్సు

హైదరాబాద్ సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సంయుక్త ఆధ్వర్యంలో 'డిజిటల్ సిస్టమ్ డిజైన్ యూజింగ్ కెడెన్స్ టూల్స్' అంశంపై సోమవారం జేఎన్‌టీయూలో జాతీయ సదస్సు నిర్వహించారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ప్రొఫెసర్ డా.టి. సత్యసావిత్రి, డాక్టర్ ఎం.నాగరాజు నాయక్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ వెంకటనరసింహారెడ్డి మాట్లాడుతూ.. తాజా సాంకేతికతలపై ప్రాక్టికల్ నైపుణ్యం ఎంతో అవసరమన్నారు. ప్రొఫెసర్ సత్యసావిత్రి మాట్లాడుతూ, ఈ సదస్సు ప్రస్తుత సాంకేతిక అవసరాలకు తగిన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. ఈసీఈ విభాగాధిపతి రజని మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతికతల పట్ల అవగాహన పెంపొందించడం, ఆచరణాత్మక నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకు ఈ సదస్సు ఉపకరిస్తుందన్నారు.



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

గచ్చిబౌలి, జనవరి27(ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తన చాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ప్రజల నుండి పలు సమస్యలపై వినతి పత్రా లు ఇవ్వడం జరిగిందని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్, అన్ని విభాగాల అధికారులు పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, ఈఈ మల్లికార్జున్, డీఈ శ్రీనివాస్, విల్సన్, సిటీ ప్లానర్ శ్యాం తదితరులు పాల్గొన్నారు. పార్కు స్థలాన్ని కాపాడాలని మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ సోమవారం జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.


అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి : నార్నె

హైదర్‌నగర్, జనవరి27(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఇరిగేషన్, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీ సమీపంలో చెరువు ఉండటంతో దోమల నివారణకు డ్రోన్‌తో దోమల మందు చల్లించి, ఆయిల్ బాల్స్‌ను చెరువులో వేసి ప్రతి రెండురోజులకోసారి ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, ఏఈ రాజీవ్, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, ఎంటమాలజీ నరసింహ, స్ట్రీట్ లైట్ సుధాకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమలాసన్‌రెడ్డి

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జనవరి 27(ఆంధ్రజ్యోతి): కేసుల ఛేదనలో ఎక్సైజ్ పోలీసులు అత్యాధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి పేర్కొన్నారు. అబ్కారీ భవన్‌లో సోమవారం ఇన్‌స్పెక్టర్‌లకు నిర్వహించిన డిటెక్షన్, ఓపెన్ స్టోర్స్ ఇంటలీజెన్స్ అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. క్రైమ్ డిటెక్షన్‌లో ఓపెన్ స్టోర్‌లో లభించే సమాచారంతో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు.

34 మందికి ప్రశంసా పత్రాలు

సెమినార్ అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ విభాగాల్లో 34 మంది అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. రంగారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో ఐదుగురికి, సరూర్‌నగర్ పరిధిలో ఆరుగురికి, షాద్‌నగర్‌లో ఆరుగురికి, మేడ్చల్ పరిధిలో ఐదుగురు, మ్యాజిగిరి పరిధిలో ఐదుగురు, వికారాబాద్ పరిధిలో ఏడుగురికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషీ, రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఏసీపీ ఆర్. కిషన్‌తో పాటు.. శంషాబాద్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు కృష్ణ ప్రియ, విజయ భాస్కర్ ఉన్నారు.

హెచ్ఏఎల్‌లో టీబీ వ్యాధి నిర్ధారణపై వైద్య శిబిరం

బాలానగర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): క్షయవ్యాధి నివారణ, రోగుల నిర్ధారణపై బాలానగర్ హెచ్ఏఎల్ (హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్) హెల్త్ సెంటర్ (హెచ్ఏఎల్ ఆసుపత్రి) లో సోమవారం టీబీ యాక్టివ్ కేస్ ఫైండింగ్ శిబిరాన్ని ప్రారంభించారు. హెచ్ఎల్ ఉద్యోగులు, సెక్యూరిటీ గార్డులు, కార్మికులకు టీబీ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టీబీ విభాగం జాయింట్ డైరెక్టర్ డా.రాజేశం మాట్లాడుతూ, టీబీ నివారణ కోసం హెచ్ఏఎల్‌లో ఏర్పాటు చేసిన ఈ శిబిరం బుధవారంతో ముగుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డా. శ్రీదేవి, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కన్సల్టెంట్లు డా. మహేశ్, డా. స్నేహ శుక్ల, బాలానగర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వినోద్, వైద్య సిబ్బంది పాల్గొని హెచ్ఏఎల్ సంస్థకు చెందిన సెక్యూరిటీ సిబంది, హెచ్ఎల్ కార్మికులకు టీబీ పరీక్షలు నిర్వహించారు.

గంజాయి స్మగ్లర్‌గా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

వారం వారం నగరానికి వచ్చి విక్రయాలు ● ఆటకట్టించిన ఎక్సైజ్ పోలీసులు ● రూ.1.91 లక్షల విలువైన సరుకు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు నుంచి వారం వారం నగరానికి వచ్చి.. కస్టమర్స్‌కు గంజాయి, ఓజీ కుష్ (మేలు రకం గంజాయి)ని కస్టమర్స్‌కు సరఫరా చేసి వెళ్తున్న సాఫ్ట్‌వేర్ గంజాయి స్మగ్లర్‌ను ఎక్సైజ్ పోలీసు లు పట్టుకున్నారు. అతడి వద్ద రూ. 1.91 లక్షల ఒక కేజీ పొడి గంజాయి, 175 గ్రాముల ఓజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరికి చెందిన శివరామ్ బెంగళూరులోని డెలాయిట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు.

గంజాయికి అలవాటుపడిన శివరామ్, బెంగళూరులో అజయ్ అనే గంజాయి స్మగ్లర్ వద్ద పొడి గంజాయి, ఓజీ గంజాయి కొనుగోలు చేసి బస్సులో బయల్దేరి నగరానికి వస్తాడు. ఇక్కడున్న కస్టమర్స్‌కు గుట్టుగా సరుకును అందజేసి, డబ్బులు వసూలు చేసుకొని తిరిగి బెంగళూరు వెళ్తాడు.


పోలీసుల అదుపులో గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శివరామ్

విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్‌కు ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. దాంతో శివరామ్ బెంగళూరు నుంచి వచ్చి రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో సరుకును విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా.. బెంగళూరులో ఓజీ గంజాయిని ఒక గ్రాముకు రూ.1500కు కొనుగోలు చేసి, నగరంలో 3 వేల రూపాయలకు విక్రయిస్తున్నట్లు తేలింది. అనంతరం పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.

ఫ్లై ఓవర్ నిర్మాణంతో బీహెచ్ఈఎల్ చౌరస్తాకు మహర్దశ


ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ

ఖేల్‌కాలనీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): చందానగర్ నుండి అశోక్‌నగర్ వరకు జాతీయ రహదారి 65పై రూ.170 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం పనులు, సర్వీస్ రోడ్డు విస్తరణ, వరద నీటి కాల్వల నిర్మాణం, మంజీరా పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, బీహెచ్ఈఎల్ చౌరస్తాలో దశాబ్దకాలంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్య శాశ్వత పరిష్కారం కోసం చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. చౌరస్తాకు మహర్దశ ఏర్పడడంతో ట్రాఫిక్ కష్టాలు తీరుతాయన్నారు. 170 కోట్ల వ్యయంతో 1.65 కిలోమీటర్ల మేర పొడవు, 6లైన్ల బ్రిడ్జి, సర్వీస్ రోడ్డుతో కూడిన జాతీయ రహదారిపై జరుగుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వరదనీటి కాల్వ నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలని, నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా చూడాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పనుల్లో జాప్యం జరగకుండా చూడాలన్నారు. ప్రయాణికులతో రద్దీగా ఉండే జాతీయరహదారిపై ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అప్రోచ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు : గాంధీ

చందానగర్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ముఖ్యంగా వృద్ధులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు.చందానగర్ సర్కిల్ ప్రధాన కార్యాలయంలో రూ.29.80 లక్షల వ్యయంతో చేపట్టిన కార్యాలయ మరమ్మతులు, లిఫ్ట్‌ను డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, డీసీ మోహన్‌రెడ్డి జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే మహిళలు, వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం లిఫ్ట్‌ను ఏర్పాటు చేశారని, ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కెవిఎస్.రాజు, డీఈ శ్రీదేవి, దుర్గాప్రసాద్, ఏఈలు ప్రశాంత్, ప్రతాప్, పిఓ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.


జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ కార్యాలయంలో లిఫ్ట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సీజ్ చేసిన వాహనాలకు వేలం

- రూ. 56.10 లక్షల ఆదాయం

హైదరాబాద్ సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సీజ్ చేసిన వాహనాలను సిటీ పోలీసులు గోషామహల్ స్టేడియంలో వేలం వేశారు. ఈ వేలం ద్వారా ఖజానాకు రూ. 56.10 లక్షల ఆదాయం సమకూరింది. సీఏఆర్ (కార్) హెడ్ క్వార్టర్స్ డీసీపీ రక్షితామూర్తి తెలిపిన వివరాల మేరకు.. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, ఇతర వాహనాల చెకింగ్, నేరస్థుల వద్ద పోలీసులకు పట్టుబడ్డ అనధికారిక వాహనాలను పోలీసులు సీజ్ చేసి గోషామహల్ స్టేడియంకు తరలించారు. కొన్నేళ్ల పాటు వాటిని సంబంధిత యజమానులు తీసుకెళ్లకపోవడం, సరైన పత్రాలు, ఆధారాలు లేని వాహనాలు ఏళ్లతరబడి తుక్కుగా మారిపోవడంతో వాటిని వేలం వేయాలని పోలీస్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఎవరైనా వాహనదారులు సంబంధిత పత్రాలు చూపించి తీసుకెళ్లాల్సిందిగా నోటీసులు జారీ చేసినా ఎవరూ స్పందించలేదు. ఇదిలా ఉండగా.. ఉస్మానియా జనరల్ ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించి, అక్కడ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో గోషామహల్ స్టేడియంను ఖాళీ చేయాల్సి రావడంతో తుక్కుగా మారిపోయిన వాహనాలను వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించారు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లకు ఆహ్వానించగా ఏపీ, తెలంగాణ, మహారాష్ట్రకు చెందిన 150 మంది వేలం ప్రక్రియలో పాల్గొన్నారు. మొత్తం 537 వాహనాల్లో బైక్‌లు-355, ఆటోలు-70, ఫోర్ వీలర్స్-102, భారీ వాహనాలు-10 కలిపి సుమారు 5 టన్నుల స్క్రాప్‌ను వేలంలో విక్రయించారు. దాంతో ప్రభుత్వ ఖజానాకు రూ. 56,10,000ల ఆదాయం వచ్చినట్లు డీసీపీ తెలిపారు.


వేలం ప్రక్రియలో పాల్గొన్న సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ రక్షితామూర్తి తదితరులు

సమాజంపై శ్యామ్ బెనగల్ సినిమాల ప్రభావం

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

బర్కత్‌పుర, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీదర్శకులు శ్యామ్ బెనగల్ నిర్మించిన సినిమాలు సమాజాన్ని ప్రభావితం చేశాయని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాం అన్నారు. సోమవారం నిజాంకళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శ్యామ్ బెనగల్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక స్పృహతో మంచి సినిమాలను రూపొందించారని, అరుదైన భారతీయ సినీదర్శకులలో ఆయన ఒకరని కొనియాడారు. ఓయూ వీసీ ఎం.కుమార్ మాట్లాడుతూ దేశంలో గొప్ప దర్శకుడైన శ్యామ్‌బెనగల్ ఓయూ పూర్వ విద్యార్థి కావడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రముఖ సినీదర్శకులు బి.నర్సింగ్‌రావు మాట్లాడుతూ, శ్యామ్ బెనగల్‌తో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ బెనగల్ సతీమణి నీరాశ్యామ్, కుమార్తె ప్రియ, ప్రముఖ సినీనటుడు శంకర్ మేల్కొటే, ప్రొఫెసర్ రమా మేల్కొటే, లలితా రాందాస్, బీఎస్.ప్రకాష్ ఉదయ్‌సింహ, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏపీ.రాజశేఖర్, వైస్‌ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.ఉపేందర్‌రెడ్డి, అకాడమీ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాధిక, డాక్టర్ హారతి, డాక్టర్ పాండయ్య, డాక్టర్ కవితాషిండే పాల్గొన్నారు.


ప్రముఖ సినీదర్శకులు శ్యామ్‌బెనగల్‌కు నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్ ఎం.కోదండరాం, ఓయూ వీసీ ఎం.కుమార్ తదితరులు


కవి సిద్ధార్థను సత్కరిస్తున్న కె.శ్రీనివాస్, మామిడి హరికృష్ణ తదితరులు

కవి సిద్ధార్థ కవిత్వం తెలంగాణ అస్థిత్వాన్ని ప్రతిబింబిస్తుంది

రవీంద్రభారతి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి సిద్ధార్థ కవిత్వం తెలంగాణ అస్థిత్వాన్ని ప్రతిబింబిస్తుందని సీనియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ అన్నారు. సోమవారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జమిలి సాహిత్య సాంస్కృతిక, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కవి సిద్ధార్థ సాహిత్య సమాలోచన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ, కవి సిద్ధార్థ ప్రతి కవితలో తాత్విక ధోరణితో నింపుతూనే అవసరాన్ని బట్టి ధిక్కార స్వరాన్ని వినిపిస్తాడని అన్నారు. తన చుట్టూ ఉన్న మనుషులు, వారితో ఉన్న అనుబంధాలను అక్షరరూపంలో పెడతాడని కొనియాడారు. సిద్ధార్థ పదాల్లో నేలతనం ఉట్టిపడుతుందని పేర్కొన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ, ప్రపంచీకరణ తొలిదశ నుంచి నేటి వరకు తెలంగాణలో వచ్చిన, వస్తున్న మార్పులను, అస్థిత్వ వాదాలను తన కవిత్వంలో చూపించడం గొప్ప విషయమన్నారు. ఆయన కవిత్వానికి లక్ష్మణ్ ఏలే బొమ్మలు మరింత వన్నె తెచ్చాయని అన్నారు.

ఆన్‌లైన్ లోన్ పేరుతో సైబర్ మోసం

ఉపాధ్యాయురాలి నుంచి రూ.5.50 లక్షల వసూలు

హైదరాబాద్ సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో లోన్ కోసం ప్రయత్నిస్తున్న ఉపాధ్యాయురాలిని మభ్యపెట్టిన సైబర్ నేరగాడు ఆమె నుంచి రూ.5.50 లక్షలు వసూలు చేశాడు. నగరానికి చెందిన ఉపాధ్యాయురాలు (57) ఆర్థిక అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవాలని భావించింది. ఇందుకోసం ఆన్‌లైన్‌లో రుణం ఇచ్చే సంస్థల కోసం వెతకగా ఓ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధి మహేష్ పేరుతో సైబర్ నేరగాడు ఆమెను సంప్రదించాడు. ఆమె వివరాలు తీసుకుని లోన్ ప్రాసెసింగ్ ఫీజు పేరుతో పలు దఫాలుగా రూ.5.50 లక్షలు తాను సూచించిన ఖాతాల్లో జమ చేయించుకున్నాడు. ఎన్నిసార్లు డబ్బు ఇచ్చినా తిరిగి డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆన్‌లైన్‌లో లోన్‌లు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే నమ్మి మోసపోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై ఆటోడ్రైవర్లకు అవగాహన

రాయదుర్గం, జనవరి27(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసులు సోమవారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌలిదొడ్డి, జయభేరిసైట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గచ్చిబౌలి జయభేరి సైట్‌లో 40మంది వర్కర్లకు లీమెరిడియన్ హోటల్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లు 26 మంది అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మందకృష్ణమాదిగకు పద్మశ్రీ రావడం హర్షణీయం

గచ్చిబౌలి, జనవరి27(ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులు ప్రకటించిన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో అవార్డులు సాధించిన వారికి రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్ అభినందనలు తెలిపారు. మందకృష్ణ మాదిగ మాదిగ దండోర పేరుతో దళితుల కోసం 1999 నుండి ఉద్యమిస్తు సేవలు అందిస్తున్న ఆయనకు పద్మశ్రీ ప్రకటించడం అభినందనీయమన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జనవరి27(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సమ్మర్‌యాక్షన్‌ప్లాన్ వర్క్‌లో భాగంగా మంగళవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదు. జీపీఆర్ఎ క్వార్టర్స్, వినాయకనగర్, వెంకటేశ్వరస్వామి టెంపుల్‌లైన్, యూకో బ్యాంక్ లైన్ , గ్రీన్‌లాండ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు. మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు నానక్‌రాంగూడ గ్రామం, హనుమాన్‌టెంపుల్ ప్రాంతం, ఎస్సీ బస్తీ, శ్రీరాంస్కూల్, చర్చి గ్రామం, ఎమరాల్డ్ గార్డెన్స్, సుముదుర అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.


ఉద్యోగికి 'ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్' అవార్డును అందజేస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం, ఏజీఎం తదితరులు

దక్షిణ మధ్య రైల్వే 'అనిమిషా' యాప్ ఆవిష్కరణ

హైదరాబాద్ సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ యాప్ 'అనిమిషా'ను జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆవిష్కరించారు. సోమవారం రైల్ నిలయంలో జరిగిన కార్యక్రమంలో జీఎం మాట్లాడుతూ.. ఈ యాప్ ద్వారా రైల్వేబోర్డుకు సంబంధించిన విజిలెన్స్ సర్క్యులర్లు, మాన్యువల్స్, పని విధానంలో నూతన ఒరవడులు, రైల్వే క్రమశిక్షణ, అప్పీల్, ప్రవర్తన నియమాలు, అవినీతి నిరోధక చట్టం సంబంధిత సమస్త సమాచారాన్ని ఉద్యోగులు, అధికారులు తెలుసుకోవచ్చన్నారు. భద్రతా విధానాలను తప్పనిసరిగా పాటించాలని, సరుకును సరైన లోడింగ్, అన్‌లోడ్ చేయడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. డివిజన్ల వారీగా భద్రతా పరికరాల నిల్వ స్థితిగతులపై ఆరా తీశారు. అవసరమైన చోట తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
హరిబాబు : 99854 11086


బాధ్యతలు స్వీకరించిన రఘుప్రసాద్


సాయినాథ్‌కు స్వాగతం పలుకుతున్న కమిషనర్ సత్యనారాయణ

నేటినుంచి ప్రత్యేక అధికారుల పాలనలో
శివారు మున్సిపాలిటీలు

నిజాంపేట్/దుండిగల్/కొంపల్లి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ దుండిగల్ మున్సిపాలిటీల్లో ఐదు సంవత్సరాల పాటు కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పరిపాలన కొనసాగింది. నేటితో వారి పదవికాలం ముగిసింది. ప్రత్యేక అధికారులను నియమించి, పరిపాలన కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఎన్నికలు జరపాల్సిన ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లకుండా ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో నిజాంపేట్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా సీఎస్ రఘుప్రసాద్‌ను నియమించింది. సోమవారం మధ్యాహ్నం కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు సీడీఎంఏ అడిషనల్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రఘుప్రసాద్ నిజాంపేట్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు.

ఇదే తరహాలో దుండిగల్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా వీ.సాయినాథ్ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సాయినాథ్ డీడీ ఎంఏ స్పెషల్ అధికారిగా పని చేస్తున్నారు. ఈయన కూడా దుండిగల్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు.


బాధ్యతలు స్వీకరించిన ఏ.చంద్రమోహన్

కొంపల్లి పురపాలకసంఘం ప్రత్యేక అధికారిగా ఏ.చంద్రమోహన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ శ్రీహరి ప్రత్యేక అధికారికి స్వాగతం పలికిన అనంతరం పురపాలక సంఘంలో పని చేస్తున్న సిబ్బందిని పరిచయం చేశారు. అనంతరం మున్సిపల్‌లో ట్రేడ్ లైసెన్స్ జారీ, ఎల్ఆర్ఎస్ సర్వే, అడ్వర్‌టైజ్‌మెంట్, పన్నుల వసూళ్లు, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్, అన్ అస్సెస్డ్ ప్రాపర్టీ ట్యాక్స్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.


చెక్కులను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు వరం

షాపూర్‌నగర్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు వరం లాంటిదని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవలే అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరినవారికి రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. వీరిలో తలారి సంపత్‌కు రూ.13,500, తాడుపత్రి శంకర్‌కు రూ.60వేలు, వణుకూరు జ్యోతికి రూ.30వేలు, వీ.సత్యవతికి రూ.50వేలు, రంగయ్యకు రూ.60వేలు, నారెడ్డి నరేందర్‌కు రూ.27,500ల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, బండి శ్రీనివాస్‌గౌడ్, చాంద్‌బాషా, నూర రవీందర్‌గౌడ్, ప్రభు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యం వికటించి మహిళ మృతి

షాపూర్‌నగర్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రిలో వైద్యం వికటించి మహిళ మృతి చెందింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట బేకరిగడ్డకు చెందిన కరీమా(29)కు నాలుగు నెలల క్రితం గాల్‌బ్లాడర్ సర్జరీ జరిగింది. ఆదివారం తాత్కాలిక యూరిన్ పైప్ తొలగించి మహిళను ఇంటికి పంపించేశారు. ఇంటికి వెళ్ళిన మహిళ ఆరోగ్యం క్షీణించడంతో తిరిగి ఆసుపత్రిలో చేర్పించారు. కొద్దిసేపటికే మహిళా ప్రాణాలు కోల్పోయిందని డాక్టర్ బంధువులకు తెలిపారు. దీంతో వైద్యం వికటించడం వల్లే మహిళ చనిపోయిందని బంధువులు ఆసుపత్రిముందు ధర్నాకు దిగి, నానా హంగామా సృష్టించారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యం సూరారం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు ధర్నా చేస్తున్నవారికి నచ్చజెప్పి, అదుపుజేశారు. అనంతరం మహిళ బంధువులు అంతర్గతంగా యాజమాన్యంతో మాట్లాడుకొని డెడ్‌బాడీని ఇంటికి తీసుకెళ్ళారు. ఇంత జరిగినా సూరారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాలేదు.

నాలాలో కొట్టుకువచ్చిన మూడు నెలల పిండం

జీడిమెట్ల, జనవరి 27(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ గంపలబస్తీ నాలాలో మూడు నెలల పిండాన్ని గుర్తించిన స్థానికులు జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. సీఐ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం గంపలబస్తీకి చెందిన దాదాపు 35 సంవత్సరాల వయసు కలిగిన ఓ మహిళకు ఆదివారం రాత్రి వాష్‌రూమ్‌కి వెళ్లిన సమయంలో రక్తస్రావం జరిగింది. మూడు నెలలుగా పీరియడ్స్ రాకపోవడం వల్ల నిన్న బ్లీడింగ్ అయిందని ఆమె భ్రమపడింది. పైప్‌లైన్ ద్వారా పిండం బయటకు వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. మూడు నెలల పసిగుడ్డును, తల్లిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. ఆమెకు గతంలో మూడు సాధారణ కాన్పులు కావడంతో ప్రమాదవశాత్తు పిండం పొత్తి కడుపు నుంచి జారిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆ పిండాన్ని తల్లిదండ్రులకు అప్పగించి కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

ఫిర్యాదు చేసిన గంటలోనే దొంగను పట్టుకున్న పోలీసులు

- రూ.43,000లు స్వాధీనం

పేట్‌బషీరాబాద్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): విల్లాల్లో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ, చోరీకి పాల్పడిన దొంగను పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి, నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్, పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు, సీఐ విజయ్‌వర్ధన్‌లతో కలిసి నిందితుని వివరాలను వెల్లడించారు. మెదక్ జిల్లా మగ్దూంపూర్ మండలం, ఘడ్‌మాన్‌పల్లికి చెందిన ఆనంద్(21) బతుకుదెరువు కోసం వలస వచ్చి కొంపల్లి మున్సిపల్‌లోని లక్ష్మీనగర్ విధాత్రి విల్లాస్‌లో సుమారు 4 సంవత్సరాల నుంచి ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. విధాత్రి విల్లా 21లో నివాసం ఉంటున్న భవానీశంకర్ వ్యాపారం చేస్తుంటాడు. ఈ నెల 22న వ్యాపారం నిమిత్తం రూ.52లక్షల 50వేలను బీరువాలో ఉంచాడు. ఆదివారం విల్లా కిటికీ తెరిచి ఉండటంతో అనుమానం వచ్చిన భవానీశంకర్ చూడగా బీరువాను తలుపు తీసి ఉంది. అందులో ఉన్న డబ్బు కనిపించకపోవడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని, సీసీ కెమెరాల ఆధారంగా దొంగను పట్టుకొని రూ.43 లక్షల నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో డీఐ విజయ్, ఎస్ఐ ధర్మేష్, కానిస్టేబుల్స్ వెంకటయ్య, హరీష్, రాజేందర్‌లు ఉన్నారు.


రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ

నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో..
సవాలక్ష సమస్యలు
పట్టించుకోని అధికారులు, పాలకులు

నిజాంపేట్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి: డ్రైనేజీ కోసం తవ్విన గోతులు, రోడ్లపై మురుగు నీటి ప్రవాహం, చాలీచాలని తాగునీరు, పేరుకుపోయిన చెత్త, నడవడానికి కూడా వీలులేని స్థితిలో రోడ్లు సవాలక్ష సమస్యలతో నిజాంపేట్ కార్పొరేషన్‌లో 31, 32 డివిజన్ల ప్రజలు నరకం చూస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే లేడు. ఇలాంటి సమస్యలతో నెలలు, సంవత్సరాల తరబడి తప్పని పరిస్థితుల్లో నివసిస్తున్నామని రెండు డివిజన్ల ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్య నుంచి డ్రైనేజీ పైప్‌లైన్ వేయడానికి ఐదు మాసాలు క్రితం ఓ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడు. తవ్వే ప్రదేశంలో బండ వచ్చిందని పనులు ఆపి చేతులెత్తేసాడు. దీనికి తోడు డ్రైనేజీ నీరు నిత్యం రోడ్లపైనే ప్రవహిస్తోంది. తవ్విన రోడ్లను పూడ్చకపోవడంతో ప్రజలు నడవలేని పరిస్థితి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ ఇంజన్, అంబులెన్స్‌లు కూడా రాలేని పరిస్థితి నెలకొంది. అదే విధంగా అంబేద్కర్ విగ్రహం మొదలుకొని తుర్కచెరువు 55వ బ్లాక్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ల కోసం తవ్వారు. అలాగే 55వ బ్లాక్ నుంచి 49వ బ్లాక్ వరకు డ్రైనేజీ కోసం తవ్వి రెండు సంవత్సరాలు కావస్తున్నా, ఇంతవరకు సీసీ రోడ్డులు వేయలేదు.

పేరుకుపోయిన చెత్త

ఈ రెండు డివిజన్లలో పలు సమస్యలు తాండవిస్తుండగా, వాటికి తోడు దోమలు ప్రజలను పీక్కుతింటు న్నాయి. ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. సమస్యలతో బాధపడుతున్న ఈ కాలనీలో సమస్యలెప్పుడు పరిష్కారమవుతాయో, ఎవరు పట్టించుకుంటారో వేచి చూడాలి.


తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాల వద్ద ఖాళీస్థలంలో పేరుకుపోయిన చెత్త

చాలీచాలని తాగునీరు

చాలీచాలని తాగునీరుతో నివాసితులు అల్లాడిపోతున్నారు. వారంలో ఒక్కసారి, లేదా రెండు దఫాలుగా నీరు విడుదల చేస్తున్నారు. కానీ ప్రెజర్ తక్కువగా రావడంతో వచ్చే తాగునీరు సరిపోవడం లేదు. ఈ విషయమై వాటర్‌వర్క్స్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు.

సమస్యలతో నరకం చూస్తున్నాం



రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో పాటు దోమలు విపరీతంగా ఉన్నాయి. మున్సిపాలిటీవారు ఫాగింగ్‌కు రావాలన్నా ఈ రోడ్డు నుంచి రాలేని పరిస్థితి. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే మేము ఇక్కడ నెలకొన్న సమస్యలతో నరకం చూస్తున్నాం. ఇప్పటికైనా అధికారులు పరిష్కారమార్గం చూపించాలి. **- విజయలక్ష్మి, టైలర్, రాజీవ్ గృహకల్ప**

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు



రాజీవ్ గృహకల్ప 31, 32 డివిజన్లలో నెలకొన్న సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో పలు దఫాలుగా ఫిర్యాదులు చేస్తూనే ఉన్నాం. ఎవరూ సమస్య పరిష్కారానికి చొరచూపడం లేదు. ఇలా రకరకాల సమస్యలతో నరకం చూస్తున్నాం, ఎలాగూ ఐదు సంవత్సరాల మేయర్, కార్పొరేటర్ల పదవీ కాలం ముగుస్తుంది కాబట్టి, కనీసం అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ సమస్యకు పరిష్కారం చూపాలి.
- రామచంద్రనాయక్, రాజీవ్‌గృహకల్ప

సమస్యలను పరిష్కరించే వారే లేరు



75వ బ్లాక్‌లో నివాసం ఉంటున్నాం. ముందున్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దానికి తోడు డ్రైనేజీ నిత్యం పారుతూనే ఉంది. పైప్‌లైన్ కోసం కాంట్రాక్టర్ తవ్వించి, పనులను మధ్యలో ఆపేశాడు. దీనివల్ల డ్రైనేజీ వీధుల్లో పారుతూనే ఉంది. ఇక్కడ ఏమీ చేయలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాం. **- పద్మ, 75వ బ్లాక్**

ప్రజలతో మమేకమై, ప్రజాసేవలో కొనసాగాలి


రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : పదవితో సంబంధం లేకుండా నిరంతరం ప్రజలతో మమేకమై, ప్రజాసేవలో కొనసాగాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లకు సూచించారు. ఐదు సంవత్సరాల పదవీ కాలం ముగిసిన సందర్భంలో నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఇరువురు నాయకులను కలిసి మీ సహాయ సహకారాలతో కార్పొరేషన్‌లో అనేక అభివృద్ధి పనులను చేశామన్నారు. ఇకనుంచి పదవి ఉన్నా, లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వారితో మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తిస్తూ, సమస్యల పరిష్కారానికి పాటుపడితే భవిష్యత్తులో పదవులు వరిస్తాయని సూచించారు.వీరిని కలిసిన వారిలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ్, రజిత, రవికిరణ్, ఆగం రాజు, కాసాని సుధాకర్, పైడి మాధవి, రాఘవేంద్రరావు, కో-ఆప్షన్ సభ్యులు అభిషేక్‌రెడ్డి, సయ్యద్ సలీమ్‌లు ఉన్నారు.

పేట్‌బషీరాబాద్‌లో

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ అయోధ్యనగర్‌లో రూ.72 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్‌ను అభివృద్ధి పరిచామన్నారు. ఈ కార్యక్రమలో బీజేపీ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య, ఎల్లయ్యగౌడ్, అయోధ్యనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు జోసఫ్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గాజులరామారంలో

పిల్లల ప్రవర్తన, నడవడిక తల్లిదండ్రుల ప్రవర్తనపై ఆధారపడి ఉంటుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం గాజుల రామారం డివిజన్‌లోని చిత్తారమ్మనగర్‌లోని శ్రీఎస్‌వీఆర్ గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల మార్పు కోరేముందు తల్లిదండ్రులు ముందుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్, ఛైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి, నాయకులు కస్తూరి బాల్‌రాజ్, కమలాకర్, చెట్ల వెంకటేష్, నవాబ్, హనీఫ్, ప్రసాద్, అర్జున్, మోసీన్‌లు పాల్గొన్నారు.

కవి సిద్ధార్థ కవిత్వం తెలంగాణ అస్థిత్వాన్ని ప్రతిబింబిస్తుంది


కవి సిద్ధార్థను సత్కరిస్తున్న కె.శ్రీనివాస్, మామిడి హరికృష్ణ తదితరులు

రవీంద్రభారతి, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి సిద్ధార్థ కవిత్వం తెలంగాణ అస్థిత్వాన్ని ప్రతిబింబిస్తుందని సినియర్ జర్నలిస్ట్ కె.శ్రీనివాస్ అన్నారు. సోమవారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో జమిలి సాహిత్య సాంస్కృతిక, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కవి సిద్ధార్థ సాహిత్య సమాలోచన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కవి సిద్ధార్థ ప్రతి కవితలో తాత్విక ధోరణితో నింపుతూనే అవసరాన్ని బట్టి ధిక్కార స్వరాన్ని వినిపిస్తాడని అన్నారు. తన చుట్టూ ఉన్న మనుషులు, వారితో ఉన్న అనుబంధాలను అక్షరూపంలో పెడతాడని కొనియాడారు.

సిద్ధార్థ పదాల్లో నేలతనం ఉట్టిపడుతుందని పేర్కొన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రపంచీకరణ తొలిదశ నుంచి నేటి వరకు తెలంగాణలో వచ్చిన, వస్తున్న మార్పులను, అస్థిత్వవాదాలను తన కవిత్వంలో చూపించడం గొప్ప విషయమన్నారు. ఆయన కవిత్వానికి లక్ష్మణ్ ఏలే బొమ్మలు మరింత వన్నె తెచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ జర్నలిస్టు బుచ్చన్న, యువకవి ఆదిత్య, అంబటి సురేంద్ర, అక్షరకుమార్ తదితరులు పాల్గొన్నారు. చివరగా స్పందిస్తూ కవి సిద్ధార్థ మాట్లాడుతూ తన కవిత్వం గురించి గొప్పసభ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కవిత్వం నా కులవృత్తి నేను రాయడం మానను అంటూ ఉపన్యసించారు.

గంజాయి స్మగ్లర్‌గా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

- ఆటకట్టించిన ఎక్సైజ్ పోలీసులు

హైదరాబాద్ సిటీ, జనవరి 27(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నుంచి వారం వారం నగరానికి వచ్చి.. కస్టమర్స్‌కు గంజాయి, ఓజీ కుష్ (మేలు రకం గంజాయి)ని కస్టమర్స్‌కు సరఫరా చేసి వెళ్తున్న సాఫ్ట్‌వేర్ గంజాయి స్మగ్లర్‌ను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద రూ. 1.91 లక్షల ఒక కేజీ పొడి గంజాయి, 175 గ్రాముల ఓజీ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. తూర్పుగోదావరికి చెందిన శివరామ్ బెంగళూరులోని డెలాయిట్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. గంజాయికి అలవాటుపడిన శివరామ్, బెంగళూరులో అజయ్ అనే గంజాయి స్మగ్లర్ వద్ద పొడి గంజాయి, ఓజీ గంజాయి కొనుగోలు చేసి బస్సులో బయల్దేరి నగరానికి వస్తాడు. ఇక్కడున్న కస్టమర్స్‌కు గుట్టుగా సరుకును అందజేసి, డబ్బులు వసూలు చేసుకొని తిరిగి బెంగళూరు వెళ్తాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్‌కు ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. దాంతో శివరామ్ బెంగళూరు నుంచి వచ్చి రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో సరుకును విక్రయిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారించగా.. బెంగళూరులో ఓజీ గంజాయిని ఒక గ్రాముకు రూ. 1500కు కొనుగోలు చేసి, నగరంలో 3 వేల రూపాయలకు విక్రయిస్తున్నట్లు తేలింది. అనంతరం పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేసి కటకటాల్లోకి నెట్టారు.

ఆక్రమణలపై విచారణ జరిపించాలి

- అడిషనల్ కలెక్టర్‌కు బీజేపీ నాయకుల ఫిర్యాదు

దుండిగల్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రజా ఆస్తుల ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి, స్వాధీనం చేసుకొని ప్రజావసరాలకు వినియోగించాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తూ, వినతి పత్రం సమర్పించారు. కుత్బుల్లాపూర్ పరిధి సర్వే నంబరు 166/22 బౌరంపేటలో ఎమ్మెల్సీ గెస్ట్‌హౌజ్‌లో ఎకరం ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణం చేశారన్నారు. అదేవిధంగా నిజాంపేట్ కార్పొరేషన్ సర్వే నంబరు 149 ప్రగతినగర్‌లో మాజీ మేయర్ భర్త కేజీఆర్ కన్వెషన్ సెంటర్‌లో రోడ్లు, రెండు ఇరిగేషన్ నాలాలను అక్రమ నిర్మాణం చేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ నిబంధనలకు విరుద్ధంగా ఎక్స్ సర్వీస్‌మన్‌కు కేటాయించిన సర్వే నంబరు 166/23లో 3.05 ఎకరాల భూమిని జీఓ నెంబరు 307 ప్రకారం రెవెన్యూ ఎన్ఓసీ లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. మరో ఎకరం ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రహరీ నిర్మించుకున్నారన్నారు. అందులో గెస్ట్‌హౌజ్ నిర్మించారని తెలిపారు. దీనిపై సమగ్ర సర్వే నిర్వహించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

నిజాంపేట్ కార్పొరేషన్‌లో

ప్రగతినగర్ సర్వే నంబరు 149లో మాజీ మేయర్ భర్త కొలన్ గోపాల్‌రెడ్డి 17వేల స్క్వేర్ మీటర్ల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా రోడ్లు, ఇరిగేషన్ నాలాల కోసం అక్రమ అనుమతులు పొందాడన్నారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడు కేజీఆర్ కన్వెషన్‌లో రెండు ఇరిగేషన్ నాలాలను గుర్తించారన్నారు. ఆ తర్వాత రెవెన్యూ అధికారులను జాయింట్ సర్వే చేయడానికి సమయం ఇవ్వాలని అధికారులు లెటర్ రాసిన 9 నెలల నుంచి బాచుపల్లి తహసీల్దార్ సర్వే చేయలేదు. దీనిపై అడిషనల్ కలెక్టర్‌కు, జిల్లా రెవెన్యూ అధికారికి కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై మరోసారి సర్వే చేసి, చర్యలు తీసుకొని ప్రజా ఆస్తులను కాపాడాలని కోరారు. అధికారులకు వినతి పత్రం ఇచ్చిన వారిలో బీజేపీ నాయకులు అరుణ్‌రావు, పాండు, ముఖేష్, కుమార్‌గౌడ్, అశోక్ ఉన్నారు.


ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందిస్తున్న శేఖర్ యాదవ్

షాపూర్‌నగర్ నుంచి జగద్గిరిగుట్ట వరకు బీటీ రోడ్డును విస్తరించాలి

జీడిమెట్ల, జనవరి 27(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ నుంచి జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వరకు ఫోర్ లైన్ బీటి రోడ్డు నిర్మించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్‌యాదవ్ ఎంపీ ఈటల రాజేందర్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. షాపూర్‌నగర్ నుంచి జగద్గిరిగుట్ట పైప్‌లైన్ రోడ్డు హైటెక్ సిటీ నుంచి పారిశ్రామికవాడకు వచ్చే వాహనాలతో రద్దీగా ఉంటుంది. దీంతో నిత్యం ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఫోర్‌లైన్ రోడ్డుగా విస్తరించి ప్రజల కష్టాలు తీర్చాలని కోరారు. తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహ


కుత్బుల్లాపూర్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పట్టణ ప్రణాళిక విభాగానికి 2, పారిశుధ్య విభాగానికి 2 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో డీసీ సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు. సదరు సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠధామం, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయాలి


జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

నిజాంపేట్, జనవరి 27 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న వైకుంఠ దామం, కమ్యూనిటీహాల్‌ను అభివృద్ధి పరిచేవిధంగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మేడ్చల్‌లో జరిగిన ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేస్తూ వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తుర్కచెరువు వద్ద ఉన్న వైకుంఠధామం వద్ద సీసీ రోడ్డు పనుల కోసమని గత సంవత్సరం నుంచి గేటు, ప్రహరీ పనులు నిలిచి పోయాయన్నారు. అదేవిధంగా గతంలో కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించి, రూ.43 లక్షల నిధులు మంజూరు చేసినా, అది నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని కమ్యూనిటీ హాల్ నిర్మించడంతో పాటు వైకుంఠధామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ వినతిపత్రం అందించిన వారిలో సీపీఐ నాయకులు మోహన్ ఉన్నారు.

మంద కృష్ణకు అవార్డు.. మాదిగ జాతికి దక్కిన గౌరవం


పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ

దుండిగల్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం మాదిగ జాతికి దక్కిన గౌరవం అని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న అసమానతలపై ఆయన పోరాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రీకారం చుట్టి, మడమ తిప్పకుండా పోరాటాన్ని నడిపించారన్నారు. ఆత్మస్థైర్యంతో మాదిగ జాతి అని చెప్పుకొనే రీతిలో చైతన్యం కల్పించారని తెలిపారు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేసి వారికి న్యాయం జరిగేలా కృషిచేశారన్నారు.

కట్టమైసమ్మ జాతరను విజయవంతం చేయాలి

షాపూర్‌నగర్, జనవరి 27(ఆంధ్రజ్యోతి): త్వరలో జరుగనున్న సూరారం కట్టమైసమ్మ జాతరను విజయవంతం చేసేందుకు సహకరించాలని సోమవారం దేవాలయ కమిటీ సభ్యులు, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యన్నారాయణ పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టమైసమ్మ అమ్మవారు చల్లని దయతో ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, ప్రసాద్, మల్లేష్, దారం సాయి, కృష్ణారెడ్డి, సురేష్, ఇంద్రసేన, సాయిగౌడ్, మహేష్‌కుమార్, శివరాజ్, వెంకటేష్ లక్ష్మారెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
పున్నారావు: 9985921366